GSTIN-NO:36FKPSI308PIZX

epaper:tmedia.net.in

# టి-మీడియా

T MEDIA

సామాజికం... ప్రజల పక్షం

మెయిన్

సంపుటి : 7 | సంచిక : 339 | ఎడిటర్ : శనగపాటి మురళీకృష్ణ | బుధవారం 18.06.2025 | పేజీలు : 3

## ఢిల్లీలో కుండపోత వర్షం

### నీట మునిగిన లోతట్టు ప్రాంతాలు

**టీ మీడియా, జూన్ 17,ఢిల్లీ:**



ఢిల్లీలో కుంభవృష్టి కురిసింది. నగరంలోని పలు ప్రాంతాల్లో కుండపోత వర్షం పడటంతో లోతట్టు ప్రాంతాలన్నీ జలమయమయ్యాయి. రోడ్లపై భారీగా వరదనీరు నిలువడంతో చెరువులను తలపిస్తున్నాయి. మహదేవ్ రోడ్, వీడీ మార్గ్, నోయిడా సెక్టార్ 11 తదితర ప్రాంతాల్లో మంగళవారం సాయంత్రం కుంభవృష్టి పడింది. మధ్యాహ్నం వరకు ఎండలు దంచికొట్టాయి. సాయంత్రానికి ఒక్కసారిగా వాతావరణం చల్లబడింది. ఆ వెంటనే భారీగా వర్షం మొదలైంది. మహిపాల్‌పూర్ ఏరియాలో రోడ్లపై వరదనీరు నిలువడంతో వాహనాలు ఎక్కడికక్కడ నిలిచిపోయిన దృశ్యాలను కింది వీడియోలో చూడవచ్చు.

# జీరో వేస్ట్ లక్ష్య సాధనకు కృషి



# ‘సర్క్యులర్ ఎకానమీ పార్కులు

- సీఎం చంద్రబాబు

**టీ మీడియా, జూన్ 17,అమరావతి బ్యూరో :**

రాష్ట్రంలో వ్యర్థాల నిర్వహణ వ్యవస్థను పటిష్టపరిచేలా 2 నెలల్లో సర్క్యులర్ ఎకానమీకి సంబంధించి తుది పాలసీని తీసుకురావాలని సీఎం చంద్రబాబు అధికారులను ఆదేశించారు. తొలిదశ కింద రాష్ట్రంలోని 3 ప్రాంతాల్లో సర్క్యులర్ ఎకానమీ పార్కులను ఏడాదిలోగా ఏర్పాటు చేయటంతో పాటు వేస్ట్ టు ఎనర్జీ ప్లాంట్లలో ఆధునిక యంత్రాలను వినియోగాన్ని పెంచాలని సూచించారు. సచివాలయంలో సీఎం చంద్రబాబు సర్క్యులర్ ఎకానమీపై ఉన్నతస్థాయి సమీక్ష నిర్వహించారు. రాష్ట్రంలో పేరుకుపోయిన చెత్తను వెంటనే తొలిగించాలని సీఎం ఆదేశించారు. 90 రోజుల్లోగా రీసైక్లింగ్, చెత్తను వేరు చేయడంపై కార్యాచరణ ప్రణాళిక ఇవ్వాలన్నారు. వ్యర్థాల నుంచి సంపద సృష్టి, వనరుల పునర్వినియోగంపై ప్రధానంగా చర్చించారు. ‘సర్క్యులర్ ఎకానమీ పార్కులు’ ఏర్పాటుపై ‘మెటీరియల్ రీసైక్లింగ్ అసోసియేషన్ ఆఫ్ ఇండియా’ ప్రతిపాదనలను పరిశీలించారు. మొదటిదశలో భాగంగా విశాఖపట్నంలో 400 ఎకరాల్లో ఏర్పాటు చేయనున్న ‘సర్క్యులర్ ఎకానమీ పార్క్’ను అంతర్జాతీయ స్థాయిలో నిర్మించాలని, ఇందుకోసం వివిధ దేశాల్లోని పార్కులను పరిశీలించాలని సీఎం సూచించారు. వీటితో భారీగా పెట్టుబడులు వచ్చేలా చూడాలన్నారు. 11 రంగాలపై దృష్టి: సర్క్యులర్ ఎకానమీ కింద కేంద్ర ప్రభుత్వం గుర్తించిన మున్సిపల్, వాహనాలు, లిథియం బ్యాటరీలు, జిప్సం, టైర్లు, రబ్బర్, ఎలక్ట్రానిక్, వ్యవసాయం, పారిశ్రామిక, ఆక్వా వ్యర్థాలు వంటి 11 రంగాలపై దృష్టి పెట్టడంతో పాటు అదనంగా గనులు, చేనేత, పశుసంవర్ధక శాఖలతో కార్యాచరణ సిద్ధం చేయాలని సీఎం నిర్దేశించారు. నగర పాలక సంస్థలు, పంచాయతీల్లో జీరో వేస్ట్ లక్ష్య సాధనకు కృషి చేయాలన్నారు. వ్యర్థాల నిర్వహణలో అత్యుత్తమ ప్రదర్శన కనబరిచిన వాళ్లకు ప్రోత్సాహకంగా ‘స్వచ్ఛత’ అవార్డులను వచ్చే ఏడాది అక్టోబర్ 2 నుంచి ఇవ్వాలని సీఎం సూచించారు. స్థానిక సంస్థలు, స్వయం సహాయక సంఘాలు, అంగన్వాడీలు, పాఠశాలలు-కళాశాలలు, బస్టాండ్లు, ఆస్పత్రులు, ఎన్జీవోలు, వివిధ ఆర్గనైజేషన్ల వారీగా అవార్డులు ఇవ్వాలన్నారు. అత్యధికంగా వ్యవసాయరంగం నుంచి: విశాఖపట్నం, విజయవాడ, తిరుపతి, రాజమహేంద్రవరం నగరాలతో పాటు మరో 17 కార్పొరేషన్లలో క్లాత్ బ్యాగులు వినియోగాన్ని పెంచాలని సీఎం సూచించారు. జిల్లాకు రెండు చొప్పున రాష్ట్రంలోని పట్టణాలు, పంచాయతీ ప్రాంతాల్లో మొత్తం 52 వేస్ట్ క్లస్టర్లు ఏర్పాటు చేసినట్టు అధికారులు సీఎంకి వివరించారు. రాష్ట్రం నుంచి ప్రతీ ఏటా బ్యాటరీలు, ఇతర ఆటోమోటివ్ వ్యర్థాలు 36,588 టన్నులు, ప్లాస్టిక్ పెట్ బాటిల్స్ వేస్ట్ 61,996 టన్నులు, ఇంజిన్ ఆయిల్స్ ఇతర హైడ్రాలిక్ చమురు వ్యర్థాలు 23,928 లీటర్లు, టైర్లు-రబ్బర్ 59,654 మెట్రిక్ టన్నుల వ్యర్థాలు వస్తున్నాయని అధికారులు తెలిపారు. అత్యధికంగా వ్యవసాయరంగం నుంచి 40 లక్షల మెట్రిక్ టన్నుల వ్యర్థాలు, పశువులు, ఆక్వా, పౌల్ట్రీ రంగాల నుంచి 347 లక్షల మెట్రిక్ టన్నుల వ్యర్థాలు వస్తున్నాయన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో ప్రతీ రోజూ 88 లక్షల గృహాల నుంచి 1,329 మెట్రిక్ టన్నుల వ్యర్థాలు వస్తున్నాయని తెలిపారు. 10 లక్షల మందికి ఉపాధి: రాష్ట్రంలో సర్క్యులర్ ఎకానమీ సమర్థంగా అమలు చేయగలిగితే జీఎస్డీపీకి ఏడాదికి అదనంగా రూ.15,000 కోట్లు జత చేరుతుందని అంచనాకు వచ్చింది. మరో రూ.10,000 కోట్ల విలువైన మెటీరియల్‌ను ఉత్పత్తి రంగానికి సరఫరా చేసే అవకాశం ఉంటుందనే అభిప్రాయం వ్యక్తమైంది. ఈ విలువ జోడింపుతో రాష్ట్రం జీఎస్టీ రూపంలో రూ.3,000 కోట్ల ప్రతీ ఏటా ఆర్జించవచ్చని అంచనా వేశారు. ప్రత్యక్షంగా 1,00,000 మందికి ఉద్యోగావకాశాలు దక్కే అవకాశం ఉండటంతో పాటు 10000 మైక్రో ఎంట్రప్రెన్యూర్లకు ఉపాధి లభించి పరోక్షంగా 10 లక్షల మందికి ఉపాధి కలుగుతుందనే అభిప్రాయం సమీక్షలో వ్యక్తమైంది. పర్యావరణ పరిరక్షణ సాధ్యమవటంతో పాటు కర్బన్ వాయువుల విడుదల తగ్గి, భూ, జల, వాయ కాలుష్యాన్ని గణనీయంగా అరికట్టవచ్చని సమావేశంలో తేల్చారు.

## నకచర్ల ప్రాజెక్టుపై ఎంపీలతో సమావేశం

### మంత్రి ఉత్తమ్‌కుమార్ రెడ్డి



**టీ మీడియా, జూన్ 17, హైదరాబాద్ బ్యూరో :** గోదావరి- బనకచర్ల ప్రాజెక్టు విషయంలో తదుపరి అనుసరించాల్సిన కార్యాచరణ కోసం ఎంపీలతో రాష్ట్ర ప్రభుత్వం సమావేశం ఏర్పాటు చేసింది. ఈ జూన్? 18వ తేదీన (బుధవారం) సాయంత్రం 4 గంటలకు సచివాలయంలో సమావేశం నిర్వహించనున్నట్లు నీటిపారుదలశాఖ మంత్రి ఉత్తమ్?కుమార్?రెడ్డి తెలిపారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా సీఎం రేవంత్?రెడ్డి హాజరవుతారని తెలిపారు. అలాగే రాష్ట్రానికి చెందిన కేంద్రమంత్రులు కిషన్?రెడ్డి, బండి సంజయ్?ను గౌరవ అతిథులుగా ఆహ్వానించినట్లు పేర్కొన్నారు. కాంగ్రెస్‌తో పాటు బీజేపీ, బీజేపీ, మజ్లిస్ పార్టీలకు చెందిన లోక్‌సభ, రాజ్యసభ ఎంపీలకు లేఖలు రాయడంతోపాటు స్వయంగా ఫోన్ చేసిన ఆహ్వానించామని తెలిపారు. ట్రిబ్యునల్, చట్టాలకు విరుద్ధంగా ఏపీ ప్రభుత్వం చేపట్టిన గోదావరి-బనకచర్ల ప్రాజెక్టుపై కేంద్ర ప్రభుత్వానికి అభ్యంతరాలు ముఖ్యమంత్రి రేవంత్?రెడ్డి, తను లేఖలు రాసి వారికి తెలియజేశామని చెప్పారు. జల శక్తి శాఖ మంత్రి సీఆర్ పాటిల్‌ను కూడా కలిశామని తెలిపారు. ఈ ప్రాజెక్టు తెలంగాణ ప్రజల నీటిపై హక్కులపై ప్రభావం చూపుతుంది. అయితే ప్రస్తుతం జల సంఘం వద్ద ఉన్న గోదావరి బనకచర్ల ప్రీఫీజిబిలిటీ నివేదికను తిరస్కరించాలని కేంద్రాన్ని కోరామని తెలిపారు. వీటన్నింటిని దృష్టిలో పెట్టుకొని తదుపరి కార్యాచరణ తీసుకోవడానికి ఓ సమావేశం ఏర్పాటు చేసి, బనకచర్లపై ఎంపీలు సలహాలు, సూచనలు తీసుకోవాలని నిర్ణయించామని ఉత్తమ్‌కుమార్ వెల్లడించారు.

## ఖనిజ సరఫరా వ్యవస్థపై కిషన్ రెడ్డి సమీక్ష

**టీ మీడియా, జూన్ 17,ఢిల్లీ:**




కేంద్ర బొగ్గు, గనుల శాఖ మంత్రి కిషన్ రెడ్డి రేర్ ఎర్త్, కీలక ఖనిజాల భద్రతపై ప్రత్యేక అంతర్ మంత్రిత్వ సమావేశాన్ని నిర్వహించారు. ఈ సమావేశంలో అణుఊర్జా, ఉక్కు, భారీ పరిశ్రమలు, వాణిజ్య శాఖల అధికారులతో పాటు కేంద్ర ఉక్కు శాఖ మంత్రి కుమార స్వామి కూడా పాల్గొన్నారు.

**సరఫరా భద్రతపై చర్చ:** ఎలక్ట్రానిక్స్, పునరుత్పాదక శక్తి (ఎనర్జీ), జాతీయ భద్రతకు కీలకమైన ఖనిజాల సరఫరాను నిరంతరం కొనసాగించేందుకు అనుసరించాల్సిన మార్గాలపై ఈ సమాశేశంలో చర్చించారు. మైనింగ్ నుంచి రిఫైనింగ్ వరకు.. అలాగే ఆఖరి వినియోగ దశ వరకు మొత్తం వ్యవస్థను బలోపేతం చేయడంపై ప్రత్యేక దృష్టి పెట్టడంపై ఈ మీటింగ్‌లో కీలక చర్చ జరిగింది. ప్రధాని నరేంద్ర మోదీ నాయకత్వంలో కేంద్రం ప్రారంభించిన జాతీయ కీలక ఖనిజ మిషన్ అమలు ప్రణాళికలపై సమీక్ష జరిపారు. ఖనిజ రంగంలో స్వయం సమృద్ధిని సాధించడంపై ప్రభుత్వం ఆత్మనిర్భర్ దృష్టితో వ్యవహరిస్తోందని కిషన్ రెడ్డి తెలిపారు. విలక్షణ, కీలక ఖనిజాల సరఫరా వ్యవస్థను బలపరచడం.. వాటి వినియోగ ప్రక్రియలను మెరుగుపరచడం ద్వారా దేశాన్ని ఆత్మనిర్భరంగా తీర్చిదిద్దడమే ప్రభుత్వ లక్ష్యం” అని మంత్రి కిషన్ రెడ్డి పేర్కొన్నారు.

# ఇరాన్-ఇజ్రాయెల్ ఉద్రిక్తతలు

## తెలంగాణ పౌరుల కోసం ప్రత్యేక హెల్ప్‌లైన్

**టి మీడియా, జూన్ 17, హైదరాబాద్ బ్యూరో:**

ప్రస్తుతం పశ్చిమాసియా అట్టుడుకుతుంది. ముఖ్యంగా ఇరాన్, ఇజ్రాయెల్ మధ్య గత ఐదు రోజులుగా జరుగుతున్న భీకర యుద్ధంతో అనేక మంది అమాయక ప్రజలు ప్రాణాలు కోల్పోతున్నారు. అయినా రెండు దేశాలు తగ్గేదేలే అంటున్నారు. పరస్పరం మిసైళ్లు, క్షిపణులతో దాడులు చేసుకుంటున్నాయి. అయితే ఈ రెండు



దేశాల మధ్య యుద్ధ వాతావరణ పరిస్థితులు నెలకొనడంతో ఆయా దేశాల్లో నివసిస్తున్న తెలుగు విద్యార్థుల భద్రతపై వారి కుటుంబ సభ్యుల్లో టెన్షన్ మొదలైంది. దీంతో వారిని వెంటనే తిరిగి భారత్‌కు రప్పించే ఏర్పాట్లు చేయాలని ప్రభుత్వాన్ని కోరుతున్నారు. ఈ నేపథ్యంలో ఆయా దేశాల్లో నివసించే తెలంగాణ పౌరుల భద్రతపై ప్రభుత్వం ఫోకస్ పెట్టింది. ఈ మేరకు తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆదేశాలతో ఢిల్లీలోని తెలంగాణ భవన్‌లో ప్రత్యేక హెల్ప్‌లైన్ సెంటర్‌ను ఏర్పాటు చేసింది. రెండు దేశాల మధ్య ఉద్రిక్త పరిస్థితులను దృష్టిలో ఉంచుకొని ఆయా దేశాల్లో నివసించే తెలంగాణ పౌరులకు అత్యవసర సమయాల్లో అందుబాటులో ఉండేందుకు నలుగురు కీలక అధికారులు ప్రభుత్వం నియమించింది. బాధితులు ఫోన్ చేసి వివరాలు తెలిపేందుకు అధికారుల వారి ఫోన్ నంబర్లను కూడా ప్రభుత్వం అధికారికంగా విడుదల చేసింది. తెలంగాణ భవన్‌లో ఉన్న సీనియర్ అధికారుల సమన్వయంతో పనిచేసే ఈ హెల్ప్‌లైన్, విదేశాలలో ఉన్న తెలంగాణ పౌరుల భద్రతపై కుటుంబసభ్యుల ప్రశ్నలకు సమాధానాలు అందించడంతో పాటు వారి మధ్య కమ్యూనికేషన్‌ను సులభతరం చేయనుంది. విదేశాల్లోని తెలంగాణ పౌరులు అత్యవసర పరిస్థితుల్లో లేదా ఏదైనా సమాచారం కోసం సంప్రదించాల్సిన అధికారుల వివరాలు ఇలా ఉన్నాయి.

వందన ఐపీఎల్, పీఎస్ రెసిడెంట్ కమిషనర్: 091 98719 99044,
జి రక్షిత్ నాయక్ , లైజన్ ఆఫీసర్: 091 96437 23157.
జావేద్ హుస్సేన్ , అనుసంధాన అధికారి: 091 99100 14749,
చక్రవర్తి , పబ్లిక్ రిలేషన్స్ ఆఫీసర్: 091 99493 51270,

## గోవుల సంరక్షణకు సమగ్ర విధానం

- సీఎం రేవంత్ రెడ్డి ఆదేశం
- అధికారులు,ప్రజాప్రతి నిధులు తో సమావేశం

**టి మీడియా,జూన్ 17,హైదరాబాద్ బ్యూరో:**




రాష్ట్రంలో గోవుల సంరక్షణకు సమగ్ర విధానం రూపొందించాలని ముఖ్యమంత్రిఎ. రేవంత్ రెడ్డి అధికారులను ఆదేశించారు. ఇందుకోసం వివిధ రాష్ట్రాల్లో అమలు చేస్తున్న విధానాల అధ్యయనానికి ముగ్గురు అధికారులతో ఒక కమిటీని నియమించారు. పశు సంవర్ధక శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి సబ్యసాచి ఘోష్ , దేవాదాయ శాఖ ముఖ్య కార్యదర్శి శైలజా రామయ్యర్ గారు, వ్యవసాయ శాఖ కార్యదర్శి రఘునందన్‌రావు తో కూడిన కమిటీ ఈ విషయంలో లోతైన అధ్యయనం చేయాలని ముఖ్యమంత్రి గారు ఆదేశించారు. రాష్ట్రంలో గో సంరక్షణపై ముఖ్యమంత్రి తన నివాసంలో మంత్రి వాకిటి శ్రీహరితోపాటు ఉన్నతాధికారుల సమావేశంలో సమీక్షించారు. మన సంస్కృతిలో గోవులకు ఉన్న ప్రాధాన్యం, భక్తుల మనోభావాలను దృష్టిలో ఉంచుకోవడంతో పాటు గోవుల సంరక్షణే ప్రధానంగా విధానాల రూపకల్పన ఉండాలని ముఖ్యమంత్రి చెప్పారు. కోడె మొక్కులు చెల్లించే దేవాలయాలైన వేములవాడ, యాదగిరిగుట్టతో పాటు, హైదరాబాద్ నగర సమీపంలోని ఎనికేపల్లి, పశు సంవర్ధక శాఖ విశ్వవిద్యాలయం సమీపంలో తొలుత గోశాలలు నిర్మించాలని చెప్పారు. భక్తులు సమర్పించే కోడెల పట్ల ప్రత్యేకమైన శ్రద్ధ కనపర్చాలని, వేములవాడ సమీపంలో వంద ఎకరాలకు తక్కువ కాకుండా గోశాల ఉండాలని చెప్పారు. భక్తులు గోశాలలకు పెద్ద సంఖ్యలో గోవులు దానం చేస్తున్నారని.. స్థలాభావం, ఇతర సమస్యలతో అవి తరచూ మృత్యువాత పడుతున్నాయని ముఖ్యమంత్రి గారు ఆవేదన వ్యక్తం చేశారు. ఆ పరిస్థితులను అధిగమించి గోవుల సంరక్షణే ధ్యేయంగా తొలుత రాష్ట్రంలోని నాలుగు ప్రదేశాల్లో అత్యాధునిక వసతులతో గోశాలలు నిర్మించాలని సూచించారు. గో సంరక్షణ విషయంలో రాష్ట్ర ప్రభుత్వం ఎంత ఖర్చయినా వెనుకాడదని సీఎం గారు స్పష్టం చేశారు. రాష్ట్రంలో గోశాలల నిర్వహణకు సంబంధించిన అప్రోచ్ పేపర్‌ను ఈ సందర్భంగా అధికారులు సీఎం గారికి అందజేశారు.

# వృద్ధాప్యంలో తల్లిదండ్రుల అవస్థలు

- పట్టించుకోని కొడుకులు
- పోషణ మరిస్తే గిఫ్ట్ డీల్ రద్దు



**టీ మీడియా, జూన్ 17, వనపర్తి బ్యూరో :**

వృద్ధులు మనల్ని కనిపెంచిన తల్లిదండ్రులను సంతోషంగా ఉంచడమే నిజమైన భక్తి అని తెలుసుకోవాలి. మనల్ని ఉత్తములుగా తీర్చిదిద్దిన తల్లిదండ్రులు, భక్తిభావాలు కలిగి ఉండాలి. కొంతమంది పిల్లలు మాత్రం తమ తల్లిదండ్రులను పట్టించుకోకుండా వేరే కాపురం పెడుతూ తల్లిదండ్రులను వృద్ధాశ్రమాల్లో వదులుతున్న సంఘటనలు అక్కడక్కడ చూస్తూనే ఉన్నాము. తల్లిదండ్రులు మనల్ని పెంచి, పెద్ద చేశారు కాబట్టి వారి రుణం తీర్చుకోవడానికి మాత్రమే వారిని చూసుకోవాలనే భావనతో కాకుండా వారంటే గొప్ప బంధంగా, బాధ్యతగా భావించాలి. తల్లిదండ్రులనే వారు లేకుంటే మన జన్మే లేదు. ప్రతి మనిషి ఎదుగుదలలో అమ్మానాన్నల పాత్ర గురించి ఎంత చెప్పినా తక్కువే. కాని నేడు వారి పోషణ వారి మరిచి కొడుకులు కొట్లాడే పరిస్థితి వచ్చింది. జీవిత చరమాంకంలో తమ బాగోగులు చూస్తారు అనే నమ్మకంతో ఆస్తిని బిడ్డలకు కానుకగా రాసి ఇచ్చే తల్లిదండ్రులు గిఫ్ట్ డీల్ షరతును స్పష్టంగా పేర్కొనాలని జస్టిస్ సంజయ్.కె. కౌల్, జస్టిస్ ఎ.ఎస్.ఓకాలతో కూడిన సుప్రీంకోర్టు ధర్మాసనం ట్కస్పష్టంగా ప్రకటించింది. అటువంటి షరతు ఇస్తారు.

బిడ్డలు నిర్లక్ష్యం చేస్తే, తల్లిదండ్రులు, వృద్ధుల సంరక్షణ, సంక్షేమ చట్టం-2007' పరిధిలో ఏర్పాటైన ప్రత్యేక ట్రిబ్యునల్ను ఆశ్రయించే అవకాశం ఉనప్పటికీ ఈ చట్టంలోని 23వ సెకన్ పేర్కొ లేని పక్షంలో వృద్ధులైన తమను నిర్లక్ష్యం చేసిన కారణంగా తాము ధారాదత్తం చేసిన ఆస్తిని, బిడ్డల నుంచి తిరిగి వెనక్కి తీసుకునే హక్కు తల్లిదండ్రులకు ఉండబోదని ధర్మాసనం స్పష్టం చేసింది. తల్లిదండ్రులు కాలమంత కష్టపడి సంపాదించిన ఆస్తి పాస్తులను, రోగాలు రొష్టులతో బాధపడే వృద్ధాప్యంలో తమను కంటికి రెప్పలా చూసుకుంటారనే ఆశ, నమ్మకంతో బిడ్డలకు బహుమతిగా



టున్న నిబంధనలను సుప్రీంకోర్టు తన తీర్పు సందర్భంగా ఉటంకిస్తూ స్పష్టత ప్రాధాన్యత సంతరించుకుంది. తద్వారా, తమను పోషించని బిడ్డల నుంచి వారికి సంక్రమింప జేసిన ఆస్తిని వెనక్కి తీసుకునే హక్కు (పైన పేర్కొన్న నిబంధలకు లోబడి) తల్లిదండ్రులకు కల్పిస్తుంది. ఒక మహిళ తన ఆస్తిని తన ముగ్గురు పిల్లలకు (ఒక కొడుకు, ఇద్దరు కూతుళ్లకు) గిఫ్టేడ్ ప్రకారం సంక్రమింప జేసింది. అయితే, పిల్లలు తన సంరక్షణను పట్టించుకోవడం లేదని, తన ఆస్తిని తనకు తిరిగి ఇప్పించాలని కోరుతూ మెయింటె నెన్స్ ట్రిబ్యునల్ను ఆమె ఆశ్రయించింది. ఆ మహిళ ఆరోపణలు నిజమేనని ట్రిబ్యునల్ నిర్ధారించి గిఫ్ట్ డిల్ రద్దు చేసింది. మరో మహిళా తనకు ఒకే కొడుకు అని భూమి కొడుకు పేరు మీద గిఫ్ట్ డీల్ చేసింది. కొన్ని రోజుల తర్వాత కొడుకు అనారోగ్యంతో చనిపోయాడు. తీరా కోడలు తన పేరు మీద ఉన్న భూమి అమ్ముకొని పుట్టింటికి వెళ్ళింది. ఆ వృద్ధురాలి పోషణ చూసేవారు లేక తిరిగి తన భూమి తనకు ఇప్పించాలని కార్యాలయం చుట్టూ తిరుగుతుంది. కొడుకులు తల్లిదండ్రులు చనిపోయాక తమ తోబుట్టువులు ఎక్కడ ఆస్తిలో బాగా అడుగుతారో అని తల్లిదండ్రులు బతికుండగానే ఆస్తి కోసం కోడుకులు పీడిస్తున్నారు. భూమి ధరలు పెరగడంతో భూమిని మా పేరా చేయాలని వేధిస్తున్నారు.

### ప్రభుత్వం అవగాహన కల్పించాలి

తల్లిదండ్రులు ఆస్తిని బదిలీ చేసేటప్పుడు తమకు మౌలిక సౌకర్యాలను, శారీరక అవసరాలను బహుమతి స్వీకర్త (సంతానం కాని, ఆస్తికి వారసులు కాని) కల్పించేలా షరతులు విధించాలి. గిఫ్ట్ డీల్ చేసేటప్పుడు కొడుకులు తమ తల్లిదండ్రులను పోషిస్తామని కొడుకులు, కోడళ్ళు, మనమండ్లు కూడా సంతాకాలు చేయాలి. భర్త చనిపోయిన అత్త మామలను జీవించి ఉన్నంత వరకు కోడళ్ళు పోషించాలి. తల్లిదండ్రుల పోషణ మరిస్తే తల్లిదండ్రుల సంరక్షణ చట్టం సెక్షన్- 23 ప్రకారం గిఫ్ట్ డీల్ రద్దు చేసి బహుమతిగా ఇచ్చిన ఆస్తిని వెనక్కి తీసుకోవచ్చు.



## ఆర్యవైశ్య పట్టణ అధ్యక్షునికి సన్మానం

**టీ మీడియా, జూన్ 17, వనపర్తి బ్యూరో :**

జోగులాంబ గద్వాల జిల్లా అలంపూర్ శక్తిపీఠమైన అల్లంపూర్లో వాసవినిత్య అన్నదాన సత్రం ఎలక్షన్స్ జరిగినాయి. కల్వ రమేష్ 40 ఓట్లతో విజయం సాధించినారు. ఇట్టి వాసవి నిత్య అన్నదాన సత్రానికి కార్య సమావేశంలో వనపర్తి పట్టణ కన్యకా పరమేశ్వరి గుడి ఆర్యవైశ్య సంఘానికి ఏకగ్రీవంగా ఎన్నుకోబడిన బచ్చురాము కి ఘనంగా శాలువాలతో సన్మానించడం జరిగింది. వనపర్తిలో ప్రముఖ వ్యాపారవేత్త మారం బాల్లీశ్వరయ్య కి వనపర్తి ఆర్యవైశ్య సంఘ మాజీ కన్వీనర్ పూరి బాలరాజు కి వాసవి అన్నదాన సత్రానికి ఉపాధ్యక్షులుగా నియమించడం జరిగింది. ఈ విధంగా వనపర్తి జిల్లాలో పెద్ద ఎత్తున వనపర్తి సేవ చేయడానికి ఆర్యవైశ్యులు ముందు ఉంటారని రమేష్ అధ్యక్షులు సన్మానం చేయడం జరిగింది. వనపర్తి ఆర్యవైశ్య గుడిని ముందుకు తీసుకెళ్లాలని అక్కడ ఆర్యవైశ్యులకు వాసవి ఫంక్షన్ హాల్ కట్టియాలని రమేష్ బచ్చురాము కి వారి గద్వాల జోగులాంబ జిల్లా నుండి తప్పకుండా సహకరిస్తామని చెప్పి తెలపడం జరిగింది. బచ్చురాము మాట్లాడుతూ ఫంక్షన్ హాల్ ఆర్యవైశ్యులకే కాదు ఇతర కులాలకు అతి తక్కువ డబ్బులకు కిరాయి ఇవ్వబడునని తెలపడం జరిగింది. ఈ కార్యక్రమంలో లెగిసెట్టి సాయి ప్రసాద్,ఎల్ అశోక్, కేకే మూర్తి పాల్గొనడం జరిగింది.

## నిబంధనలు పాటించని పాఠశాలలపై చర్యలు తీసుకోవాలి

- ఎస్ఎఫ్ఐ నాయకులు



**టీ మీడియా, జూన్ 17, వనపర్తి బ్యూరో :**

విద్యాపర్తిగా పేరుగాంచిన మన వనపర్తి జిల్లా అధికారుల సమన్వయ లోపం వల్ల ,బాధ్యతా రహితంగా ఉన్న ఉపాధ్యాయుల లోపాల వలన వనపర్తి జిల్లా మొన్నటి పదవ తరగతి పరీక్ష ఫలితాల్లో తెలంగాణ రాష్ట్రంలో 29 వ స్థానం లో వనపర్తి జిల్లా ఉండడం చాలా బాధాకరం అవమానకరం. వనపర్తి జిల్లా విద్యా అధికారి ని కలిసి వినతి పత్రం ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సెలవులు ముగించుకొని మళ్ళీ కొత్తగా పునరావృతం కాబోతుంది మన విద్యారంగ వ్యవస్థలు. కావున బాధ్యత యుతంగా మీరు మీ బృందం పటిష్టమైన నియమ నిబంధనల ద్వారా విద్యార్థులకు మంచి నాణ్యతమైన విద్యా ను అభ్యసించాలని ఎస్ఎస్యుఐ తరుపున డిమాండ్ చేస్తున్నాం .అంతే కాదు రాష్ట్ర ప్రభుత్వం విద్యా రంగానికి విడుదల చేసిన పథకాలు, మంజూరు చేసిన నిధులు సరైన క్రమంలో ప్రతి ఒక్క ప్రభుత్వ పాఠశాలకు అందుతున్నాయా లేదా అని చూడాలని , ప్రభుత్వ ప్రైవేట్ పాఠశాలలలో మరుగుదొడ్లు, పై కప్పులు , మంచినీటి సరఫరా భోజన వసతులు , సరైన క్రమంలో ఉన్నాయా లేదా అని పర్యవేక్షించాలని లేని యెడల కఠిన చర్యలు తీసుకోవాలని. ఎలాంటి వసతులు లేని ప్రైవేట్ పాఠశాలల గుర్తింపు రద్దు చేయాలని. ప్రతి కేంద్రాల్లో ప్రభుత్వ ,ప్రైవేట్ పాఠశాల లనందు విద్యార్థిని విద్యార్థులకు బాలల హక్కులు , పోక్స్, షీ టీమ్ వంటి వాటి పై అవగాహన సదస్సులు నిర్వహించి మానసికంగా వారిని దృఢగంగా చేయాలని. విచ్చల విడిగా దండిగా ఫీజులు దోచుకుంటున్న ప్రైవేట్ పాఠశాలలపై నిఘా పెంచాలని అంతర్గతంగా మెటీరియల్స్, బుక్స్ పేరిట వేలకు వేలు దోచుకుంటూ తల్లిదండ్రులను ఆవేదనకు గురయ్యేల చేస్తున్న యాజమాన్యాల పై ఉక్కుపాదం మోపాలని లేని యెడల పేద విద్యార్థులకు అందని విద్య లాగా మారుతుంది .విద్యా సంస్థల పైన సరైనా చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ కార్యమమంలో ఎన్ఎస్యుఐ జిల్లా నాయకులు శ్రీకాంత్ , గంధం కుమార సంగక్కర, అనిల్ కుమార్ , ఎంజీ నబీల్ , శివ , దిలీప్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## గిరిజన రైతులకు ఇబ్బంది పెడుతున్న ఫారెస్ట్ అధికారి

- జాతీయ ఎస్టీ కమిషన్ కు ఫిర్యాదు



**టీ మీడియా, జూన్ 17, వనపర్తి బ్యూరో :**

పెద్దగూడెం తండా , వనపర్తి మండలం , గిరిజన రైతులకు ఇబ్బందికి గురి చేస్తున్నందున వారిపై ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసు చేయడం గురించి మంగళవారం నాడు బంజారా గిరిజన విద్యార్థి సమైక్య రాష్ట్ర అధ్యక్షులు శివ నాయక్ జాతీయ ఎస్టీ కమిషన్ మెంబర్ హుస్సేన్ నాయక్ కి కలిసి ఫిర్యాదు చేశారు. వారు ఈ సందర్భంగా శివ నాయక్ మాట్లాడుతూ జాతీయ ఎస్టీ కమిషన్ ఫిర్యాదుకు సానుకూలంగా స్పందించి త్వరలోనే వనపర్తి జిల్లా ఫారెస్ట్ అధికారిపై నోటీసులు పంపిస్తామని చెప్పడం జరిగింది అని శివ నాయక్ చెప్పడం జరిగింది. పెద్దగూడెం తండా, వనపర్తి మండలం లో గిరిజన రైతులు వ్యవసాయంపై ఆధారపడి జీవనం కొనసాగిస్తుంటారు. వనపర్తి లోని అటవీ భూమికి ఆనుకొని దగ్గరలో ఉన్న గిరిజన రైతుల వ్యవసాయ భూమి దగ్గరికి గిరిజన రైతులను వెళ్ళనీయకుండా ఆపుతూ రైతులపై దాడిలకు దిగుతు ఇబ్బందులు పెడుతు ఇస్తారానుసారంగా వేవరిస్తున్న తీరుపై గతంలో చాలా సంవత్సరాలుగా వ్యవసాయం చేస్తున్నందుకు గిరిజన రైతులకు ప్రభుత్వాలు పోడు భూములకు పట్టాలు ఇవ్వడం జరిగింది. ఇంకా 58 మందికి గిరిజన రైతులకు పట్టాలు ఇవ్వకుండా ప్రభుత్వం దగ్గర పెండింగ్ లోనే ఉన్నది అట్టి పోడు భూముల్లో కూడా గిరిజన రైతులకు రానివ్వకుండా ఫారెస్ట్ ఆఫీసర్ పి రాణి, రేంజ్ ఆఫీసర్ నిఖిల్ రెడ్డి కలిసి దాదాపు 80 సంవత్సరాల నుండి గిరిజన రైతుల ఆధీనంలో ఉన్న భూములపై గిరిజన రైతులను సాగు చేయకుండా , వెళ్ళనీయకుండా ఇబ్బందులకు గురి చేస్తున్నారు అని గిరిజన మహిళలు అక్కడికి వెళ్తే కూడా వారిని బూతులు తిడుతూ లంబాడి మండలారా అని పచ్చి బూతులు తిడుతూ ఇబ్బందులకు గురి చేస్తున్నారు అని ఇట్టి విషయంపై రూరల్ ఎస్సై, డిఎస్పి, జిల్లా ఎస్పీ కి ఫిర్యాదు చేసిన ఎలాంటి న్యాయం జరగలేదు అని గిరిజన రైతులపై బూతు మాటలు తిట్టిన ఫారెస్టర్ ఆఫీసర్ రాణి పై రేంజ్ ఆఫీసర్ నిఖిల్ రెడ్డి పై చర్యలు తీసుకొని ఎస్సి ఎస్సి అట్రాసిటీ కింద కేసు చేసి చట్టరీత్యా చర్యలు తీసుకొని గిరిజన రైతులకు న్యాయం చేయగలరని శివ నాయక్ జాతీయ ఎస్టీ కమిషన్ కు కోరడం జరిగింది.

## కొలన్ హన్మంత్ రెడ్డి చొరవ

- రోడ్డు అండర్ గ్రౌండ్ డ్రైనేజీ పనులు ప్రారంభం



**టీ మీడియా, జూన్ 17,మేడ్చల్:**

కుత్బుల్లాపూర్ నియోజకవర్గం నిజాంపేట్ మున్సిపల్ బాచుపల్లి పరిధిలోని 18 వ డివిజన్ సాయి అనురాగ్ కాలనీ రోడ్ నెం .7ఏ, రోడ్ నెం .7బి సీసీ రోడ్ మరియు అండర్ గ్రౌండ్ డ్రైనేజీ పూర్తిగా పాడువటంతో కాలనీ వాసులు తీవ్ర ఇబ్బంది అవుతుండడంతో కాలనీ వాసులు నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కొలన్ హన్మంత్ రెడ్డిని గత నెల సంప్రదించగా వారి సమ్యసపై స్పందించి. మున్సిపల్ ఫండ్స్ ద్వారా సీసీ రోడ్ మరియు అండర్ గ్రౌండ్ డ్రైనేజీ నిర్మాణానికి 35,00,000 రూ మంజూరు చేయించి ఈరోజు సీసీ రోడ్ మరియు అండర్ గ్రౌండ్ డ్రైనేజీ ను ప్రారంభించిన నియోజకవర్గ ఇంచార్జి కొలన్ హన్మంత్ రెడ్డి అనంతరం కాలనీ వాసులు శాల్వాతో సత్కరించి ప్రత్యేక ధన్యవాదాలు తెలుపుతు కాలనీ కొరకు మరి కొన్ని మౌలిక సదుపాలయ కొరకు హన్మంతన్నకు వినతి పత్రం అందజేసారు. ఈ కార్యక్రమంలో 18వ డివిజన్ మాజీ కార్పొరేటర్ కోలన్ వీరేందర్ రెడ్డి, ఎన్ ఎం సి అధ్యక్షులు కోలన్ రాజశేఖర్ రెడ్డి, జనరల్ సెక్రటరీ కోలన్ జీవన్ రెడ్డి, మేడ్చల్ మల్కాజిగిరి సెక్రటరీ కోలన్ బాల్ రెడ్డి, డివిజన్ రాజేందర్ రెడ్డి, కాలనీ అధ్యక్షులు షబీర్, శ్రీనివాస్, కావ్య, శ్రీకాంత్, శ్రీధర్ గౌడ్, జితేందర్ రెడ్డి, రాజ్ కుమార్, హనుమంత్, నవీన్ కుమార్, జిత్తు , సీనియర్ కాంగ్రెస్ నాయకులు మరియు కాలనీ సభ్యులు పాల్గొన్నారు.

## భూభారతి రెవెన్యూ సదస్సు

**టీ మీడియా, జూన్17, వరంగల్ బ్యూరో:**




పరకాల మండలం పరకాల గ్రామంలో భూభారతి రెవెన్యూ సదస్సు లో 501 అర్జీ లు స్వీకరించడమైనది. కార్యక్రమంలో రెవెన్యూ డివిజనల్ అధికారి, పరకాల కన్నం నారాయణ , తహసీల్దార్ టీ విజయ లక్ష్మి ఏఎంసి పరకాల చైర్మన్ చందుపట్ల రాజిరెడ్డి మరియు రెవెన్యూ ఇన్స్పెక్టర్ పి దామోదర్, అడిషనల్ రెవెన్యూ ఇన్స్పెక్టర్ అశోక్ రెడ్డి మరియు రెవెన్యూ సిబ్బంది మరియు అధిక సంఖ్యలో రైతులు పాల్గొన్నారు.



# ఆలయం దగ్గర అసాంఘిక కార్యకలాపాలు

### ప్రాంగణంలో నివాసం ధూమ, మద్యపానం

**టీ మీడియా, జూన్ 17,వైఎస్సార్ కడప :**

పుష్పగిరి ఎంతో చరిత్ర కలిగిన మహా క్షేత్రమిది. ఇక్కడి దేవుడిపై భక్తులకు ఎంతో నమ్మకం. కోరిన కోరికలు నెరవేరుస్తాడని పేరు. అందుకే ఇక్కడి చెన్నకేశవస్వామి భక్తుల కొంగుబంగారంగా పూజలందుకుంటున్నారు. ఇలాంటి పుణ్యక్షేత్రం పవిత్రతను కొందరు దెబ్బ తీసేలా వ్యవహరిస్తున్నారు. దేవుడి చెంత దెయ్యం పనులకు పాల్పడుతూ మనోభావలతో చెలగాటమాడుతున్నారు

**అర్చకుల అనుచరులమని ఆగడాలు**

వైఎస్సార్? కడప జిల్లాలో పుష్పగిరి ఆలయం దేవదాయ శాఖ ఆధ్వర్యంలో నడుస్తోంది. సదరు అధికారుల అనుమతితో కేవలం ఒక్క అర్చకుడు మాత్రమే ఇక్కడ విధులు నిర్వహిస్తున్నారు. అయితే ఈ అర్చకుని అనుచరులమంటూ ఇటీవల కొందరు పుష్పగిరి పైకి చేరారు. నిబంధనలకు విరుద్ధంగా ఆలయ ప్రాంగణంలో నివాసం ఉంటున్నారు. అక్కడే ధూమపానం, మద్యపానం చేస్తున్నారు. మాంసాహారం భుజిస్తున్నారు. దైవ దర్శనానికి వచ్చిన భక్తులకు కనిపించేలా లోదుస్తులు ప్రాంగణంలో బహిరంగంగా ఆరబెడుతున్నారు. ఆలయంలోని సత్రాలకు తడికెలను అడ్డుగా ఉంచి అందులో అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడుతున్నారు. అదేంటని అడిగితే తాము ఆలయ అర్చకుని వ్యక్తిగత మనుషులమని ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఈ నేపథ్యంలో ప్రసిద్ధి చెందిన పుష్పగిరి ఆలయ ప్రాముఖ్యతను కాపాడే విధంగా దేవాదాయ శాఖ అధికారులు ప్రత్యేక చర్యలు చేపట్టాలని అధికారులు కోరుతున్నారు. ఈ విషయంపై జిల్లా దేవదాయ శాఖ కమిషనర్ మల్లికార్జున ప్రసాద్ను మీడియా వివరణ కోరింది. అనంతరం దీనిపై ఆయన మాట్లాడుతూ అధికారుల అనుమతి లేకుండా ఎవ్వరూ ఆలయ ప్రాంగణంలో ఉండకూడదని పేర్కొన్నారు. అర్చకులు తనకు ఇష్టం వచ్చినట్లు సహాయకులుగా నియమించుకునే అధికారం లేదని చెప్పారు. సత్రాల్లో నివాసం ఉంటున్న వాళ్లను వెంటనే ఖాళీ చేయిస్తామని తెలిపారు.

**కొన్నేళ్ల క్రితం**

పుష్పగిరి పర్వతంపై మట్టి మాఫియా కన్నేసింది. గిరిని ఆక్రమించడంతో పాటు పెన్నా నది ఇసుకతిన్నెలను భారీ యంత్రాల ద్వారా అక్రమ మైనింగ్ మాఫియా చేస్తూ ఇక్కడి పుణ్యక్షేత్ర పవిత్రతకు భంగం కలిగిస్తోంది. సంప్రదాయాలు పట్టించుకోకుండా, భక్తుల మనోభావాలకు విఘాతం కలిగిస్తోంది. భక్తులు అటువైపు రాకుండా అడ్డుకుంటూ భయభ్రాంతులకు గురి చేస్తున్నారు. ఈ నేపథ్యంలో వైయస్సార్ కడప జిల్లా వల్లూరు మండలం పుష్పగిరి ఆలయం కొండలను పరిరక్షించాలంటూ ఓ న్యాయవాది అధికారులకు ఫిర్యాదు చేయగా తక్షణమే స్పందించారు. పూర్తిస్థాయి నివేదిక ఇవ్వాల్సిందిగా దేవాదాయ శాఖ అధికారులను అదేశించారు.





## రెవెన్యూ సదస్సులను వినయోగించుకోవాలి

- రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు

**టీ మీడియా, జూన్ 17, ముదిగొం**

రెవెన్యూ సదస్సులను సద్వినియోగం చేసుకోవాలి, రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మెన్ రాయల నాగేశ్వరరావు అన్నారు. ముదిగొండ మండలం వెంకటాపురం గ్రామంలో మంగళవారం జరిగిన భూభారతి రెవెన్యూ సదస్సులో నాగేశ్వరరావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా పలువురు రైతులు ఇచ్చిన దరఖాస్తులను పరిశీలించి వారి సమస్యలు అడిగితెలుసుకున్నారు. రెవిన్యూ సదస్సులను రైతులు సద్వినియోగం చేసుకోవాలని ఆయన సూచించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ గత బీఆర్ఎస్ ప్రభుత్వం తీసుకొచ్చిన ధరణితో రైతులు తీవ్ర ఇబ్బందులు పడ్డారని విమర్శించారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలో బాగంగా భూభారతి చట్టాన్ని తీసుకొచ్చిందని ఆయన తెలిపారు. భూభారతి చట్టం వల్ల రైతుల సమస్యలకు శాశ్వత పరిష్కారం దొరుకుతుందని ఆయన పేర్కొన్నారు. ఇప్పుడున్న ప్రభుత్వం రైతు ప్రభుత్వం అని రైతుల కోసం అనేక సంక్షేమ కార్యక్రమాలు చేపట్టిందని ఆయన అన్నారు. రైతులకు ఒకేసారి రెండు లక్షల రుణమాఫీ చేసిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వం దే అని ఆయన చెప్పారు. వానాకాలం సాగుకు రైతులకు కావలసిన ఎరువులు, విత్తనాలు అందుబాటులో ఉన్నాయని ఆయన అన్నారు.

అనంతరం గత ప్రభుత్వం తీసుకోచ్చిని ధరణి చట్టం వల్ల తన భూమి సమస్య ఉండటంతో ఆయన సైతం తన భూమి సమస్య పరిష్కారించాలని తహసీల్దార్ సునీతా ఎల్జీబెత్కు దరఖాస్తు చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో రెవెన్యూ సిబ్బంది, రైతులు పాల్గొన్నారు.

## నివాళులర్పించిన కాంగ్రెస్ నాయకులు

**టీ మీడియా, జూన్ 17, మంథని:**



ముత్తారం మండలం పోతారం గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు చెల్కల కాంతయ్య గారు మరణించగా వారి పార్థివదేహాన్ని సందర్శించి పూలమాలవేసి నివాళు లర్పించిన కాంగ్రెస్ పార్టీ ముత్తారం మండల అధ్యక్షులు దొడ్డ బాలాజీ కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు. ఆయన వెంట %బాజ% సెల్ జిల్లా ఉపాధ్యక్షులు మద్దెల రాజయ్య,వేల్పూరి సంపత్ రావ్,గ్రామ శాఖ అధ్యక్షులు నర్ర మల్లయ్య,మాజీ ఎంపీటీసీలు నెత్తెట్ల భారతలక్ష్మి-కొమురయ్య,బండ సమ్మయ్య,కాంగ్రెస్ నాయకులు మేకల ఓదెలు ,చెల్కల ఓదెలు,చెల్కల సుకుమార్,సంగెం వెంకట్రాజం, బత్తుల రాజయ్య,మల్లయ్య,చెల్కల కిషన్,ఇట్టం గట్టయ్య,నెత్తెట్ల శ్రావణ్,ఒల్లేపు మొగిలి,సిరారపు నరేష్ తదితరులు పాల్గొని నివాళులర్పించారు.



## ముఖ్యమంత్రిని కలసిన మంత్రి వివేక్వెంకటస్వామి

**టీ మీడియా, జూన్17, పెద్దపల్లి బ్యూరో :**

తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని ఆయన జూబ్లీహిల్స్ నివాసంలోకుటుంబ సమేతంగా మర్యాదపూర్వకంగా కలిసిన తెలంగాణ కార్మిక, మైనింగ్ శాఖ మంత్రి డా. గడ్డం వివేక్ వెంకటస్వామి, పెద్దపల్లి ఎంపీ గడ్డం వంశీకృష్ణ ఈ సందర్భంగా పరస్పర శుభాకాంక్షలు అందించుకున్నారు. రాష్ట్రాభివృద్ధి, రైతుల సంక్షేమం, కార్మికుల హితానికి సంబంధించి పలు అంశాలపై ముఖ్యమంత్రితో సుదీర్ఘంగా చర్చించారు.

## జడ్చర్ల నియోజకవర్గం ముఖ్యకార్యకర్తల సమావేశం

**టీ మీడియా, జూన్17, వరంగల్ బ్యూరో:**



పరకాల ప్రాంతానికి చెందిన దొమ్మాటి సాంబయ్య జడ్చర్ల నియోజకవర్గం మిడ్జల్ మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించడం జరిగింది ఈ యొక్క కార్యక్రమానికి అధ్యక్షత వహిస్తున్నా జిల్లా కాంగ్రెస్ ఎమ్మెల్యే అనిరుద్ రెడ్డి మహబూబ్నగర్ జిల్లా పరిశీలకులు,శ్రీ,దొమ్మటి సాంబయ్య పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు సీనియర్ కాంగ్రెస్ నాయకులు మండల అధ్యక్షులు గ్రామ అధ్యక్షులు పాల్గొన్నారు.

## అమ్మ మాట అంగన్వాడి బాట

**టీ మీడియా, జూన్ 17, చిన్నంబావి:**



పెబ్బేరు ప్రాజెక్టు పెబ్బేరు మండలం లోని పెబ్బేరు 8 వ అంగన్వాడీ కేంద్రములో అమ్మ మాట అంగన్వాడీ బాట కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఇందులో భాగంగా సామూహిక అక్షరాభ్యాసం చేసి అనంతరం ఐదు సంవత్సరాలు నిండిన పిల్లలను ప్రాథమిక పాఠశాల చెంచువాడ లో జాయినింగ్ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఐసిడిఎస్ పెబ్బేరు ఇన్చార్జి సీడీపీఓ బాలీశ్వరి, సూపర్వైజర్ ఆసియా, ప్రైమరీ స్కూల్ ప్రధానోపాధ్యాయులు చిన్న రాములు, మాధురి, అంగన్వాడీ టీచర్ రాధ, గర్భిణీ, బాలింతలు పాల్గొనడం జరిగింది.

## మహిళలు ఆర్థికంగా బలోపేతం కావాలి

- జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి ఎం.కాళిందిని

**టీ మీడియా,జూన్ 17, పెద్దపల్లి బ్యూరో:**




మహిళలు ఆర్థికంగా బలోపేతం కావాలని జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి ఎం. కాళిందిని అన్నారు. మంగళవారం సమీకృత జిల్లా కలెక్టరేట్ సమావేశ మందిరంలో స్వశక్తి మహిళా సంఘాల సభ్యులకు ర్యాంప్ ప్రాజెక్టు పై నిర్వహించిన ఒక్కరోజు అవగాహన సదస్సులో జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి ఎం. కాళిందిని పాల్గోన్నారు. ఈ సందర్భంగా జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి ఎం. కాళిందిని మాట్లాడుతూ...ప్రభుత్వ పాఠశాలలకు అందించే ఏకరూప దుస్తులు నాణ్యతతో కుట్టెందుకు ఒక్కో మహిళా సభ్యురాలి పై రోజుకు 200 రూపాయలు ఖర్చు చేస్తూ 10 రోజులు ప్రత్యేక శిక్షణ అందించామని అన్నారు. బ్యాంకుల నుంచి రుణాలు మంజూరు చేయించి మహిళలకు శాశ్వతంగా కుట్టు పని ఉండేలా ప్రణాళిక బద్ధంగా చర్యలు తీసుకుంటున్నామని అన్నారు. మనం అన్ని రకాల అవకాశాలను సద్వినియోగం చేసుకుంటూ ఆర్థికంగా స్థిరపడాలని అన్నారు. ర్యాంప్ ప్రాజెక్టు క్రింద ఎం.ఎస్.ఎం.ఈ రంగంలో చిన్నచిన్న వ్యాపారాల ఏర్పాటు కోసం,వాటి నిర్వహణకు అవసరమైన సంపూర్ణ సహాయక సహకారాలు అందించడం జరుగుతుందని అన్నారు. స్వశక్తి మహిళా సంఘాల సభ్యులు ఆర్థిక రంగంలో ఎదిగేందుకు వినూత్నంగా కృషి చేయాలని అన్నారు. జూన్ 20 నుంచి రాఖీల తయారీ చేయడం పై శిక్షణ అందిస్తామని,దీని వల్ల రాబోయే రోజుల్లో మంచి వ్యాపార అవకాశాలు ఉంటాయని అన్నారు. స్వశక్తి మహిళా సంఘాల మార్కెట్ చాలా పెద్దగా ఉంటుందని అన్నారు. కిరాణా షాపు,గిర్ని సెంటర్ ఏర్పాటు వంటి బిజినెస్ ఏర్పాటు ప్రణాళిక ప్రకారం చర్యలు తీసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో మహిళా సంఘాల సభ్యులు,తదితరులు పాల్గొన్నారు.

## స్కూల్ ఫీజుల్లో రాయితీ కల్పించాలి

- కల్లెపల్లి కుమార్

**టీ మీడియా,జూన్ 17, పెద్దపల్లి :**



సమాజంలో మార్పు కొరకు, సామాజిక సేవా దృక్పథంతో ప్రజా సమస్యల కొరకు అనునిత్యం పోరాడుతూ ప్రజలకు,ప్రభుత్వానికి మధ్య వారదులుగా వ్యవహరిస్తున్న వర్కింగ్ జర్నలిస్టులు అందరికీ పెద్దపల్లి జిల్లాలోని అన్ని ప్రైవేట్ స్కూళ్లలో ఫీజుల్లో రాయితీ కల్పించాలని, పెద్దపల్లి జిల్లా కలెక్టర్ కోయశ్రీ హర్ష కు,జిల్లా విద్యాధికారి డి.మాధవికి డెమొక్రటిక్ జర్నలిస్ట్ ఫెడరేషన్ పెద్దపల్లి జిల్లా అధ్యక్షులు కల్లెపల్లి కుమార్ వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా జాతీయ కార్యదర్శి లక్ష్మణ్ మాట్లాడుతూ...ఎటువంటి జీతభత్యాలు లేకుండా ప్రజల కొరకు పాటుపడుతున్న జర్నలిస్టులను ప్రభుత్వం గుర్తించి సదుపాయాలను కల్పించాలని కోరారు. ఈ కార్యక్రమంలో డెమొక్రటిక్ జర్నలిస్ట్ ఫెడరేషన్ జాతీయ కార్యదర్శి సబితం లక్ష్మణ్,జిల్లా ప్రధాన కార్యదర్శి బోయిని ప్రసాద్, ప్రచార కార్యదర్శి కన్నం అవినాష్,రామగుండం ప్రెస్ క్లబ్ ప్రధాన కార్యదర్శి జనగామ సదన్ కుమార్, కలువల విజయ్ కుమార్, చాట్ల ఆశాద్రి,తాండ్ర శ్రీనివాస్,తదితరులు పాల్గొన్నారు.

